# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 26.09.2025 | 24 క్యారెట్లు 11,44.400 | కిలో వెండి 1,50,000 | 22 °C | సంపుటి:3 | సంచిక:270

www.vishalabharati.com


# మెట్రోని కొనేసిన రేవంత్ సర్కార్

- తెలంగాణలో మరో కీలక పరిణామం
- హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1
- నిర్వహణ నుంచి ఎల్అండ్‌టి అవుట్
- భారీ నష్టాలు, నిర్వహణ భారం పెరగడం
- ఫేజ్-2 ప్రాజెక్ట్‌తో ట్రాక్ షేరింగ్ సమస్యలు
- 90 శాతం షేర్ ప్రభుత్వానికి అందనుంది
- ప్రభుత్వం మెట్రో నిర్వహించనుంది



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–1 నిర్వహణ బాధ్యతల నుంచి లార్సెన్ అండ్ టౌబ్రో (ఎల్ అండ్ టి) తప్పుకుంది. భారీ నష్టాలు, నిర్వహణ భారం పెరగడం, ఫేజ్–2 ప్రాజెక్ట్‌తో ట్రాక్ షేరింగ్ సమస్యలు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్న ఎల్ అండ్ టి, తన 90 శాతం షేర్‌ను ప్రభుత్వానికి తీసుకోవాలని

మిగతా 2లో

# స్థానిక సమరానికి రంగం సిద్ధం



- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు
- పక్కా వ్యూహంతో ప్రభుత్వం ప్లాన్
- త్వరలో 42 శాతం రిజర్వేషన్ల జీవో
- ఎన్నికల సంఘానికి లేఖ రాయనుంది
- జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం అవకాశం
- జీవో జారీకి అవసరమైన కసరత్తు
- సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు

> తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అత్యంత వేగవంతమైన, పక్కా వ్యూహంతో ముందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమైన అంశం అంటే, వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక జీవోను (+గా) గురువారం లేదా శుక్రవారం విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ నిర్ణయంతో గత కొంతకాలంగా అనిశ్చితిలో ఉన్న స్థానిక సంస్థల సమరానికి ఎట్టకేలకు రంగం సిద్ధమైనట్టే.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రత్యేక ఉత్తర్వును విడుదల చేయాలని ప్రభుత్వం కసరత్తు కొనసాగిస్తోంది. ఈ జీవో విడుదలైన వెంటనే, ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామంటూ

మిగతా 2లో



# భారత్‌కు కొత్త అస్త్రం

- భారత రక్షణ వ్యవస్థ మరో ఘనత
- రైలు ఆధారిత మొబైల్ లాంఛర్
- ప్రైమ్ మిస్సైల్ విజయవంతం
- అగ్ని ప్రైమ్ మిస్సైల్ పరీక్ష సక్సెస్
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు
- 2వేల కిమీ వరకు లక్ష్యాలను ఛేదిస్తుంది

> భారత రక్షణ వ్యవస్థ మరో ఘనతను సొంతం చేసుకుంది. రైలు ఆధారిత మొబైల్ లాంఛర్ సిస్టమ్ నుంచి అగ్ని ప్రైమ్ మిస్సైల్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. తద్వారా భారతదేశం సాంకేతికత, రక్షణ రంగంలో తాము ఎవరికీ తీసిపోమని ప్రపంచానికి మరోసారి నిరూపించింది. అగ్ని ప్రైమ్ మిస్సైల్ పరీక్ష విజయవంతమైన విషయాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు.

**విశాలభారతి, జాతీయం:**

భారతదేశం రైలు ఆధారిత మొబైల్ లాంఛర్ వ్యవస్థ నుంచి ఇంటర్మీడియట్ రేంజ్ అగ్ని–ప్రైమ్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు. ఈ నెక్స్ట్ జనరేషన్ అగ్ని ప్రైమ్ క్షిపణి 2000 కిలోమీటర్ల వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. వివిధ అధునాతన ఫీచర్స్ కూడా ఉన్నాయని చెప్పారు. ప్రత్యేకంగా రూపొందించిన రైలు ఆధారిత మొబైల్ లాంఛర్ నుంచి ఈ రకమైన ప్రయోగం ఇదే మొదటిదని తెలిపారు. ఇది రైలు నెట్‌వర్క్‌లో ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉందని...

మిగతా 2లో

## తెలంగాణ సంస్కృతికి
# అవమానం

- కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు
- రాష్ట్ర గుర్తింపును దెబ్బతీసింది
- బతుకమ్మను తొలగించడం
- దుష్టశక్తులను తరిమికొట్టాలి
- బీఆర్ఎస్ పోరాటం ఆపదు
- పీపుల్స్ ప్లాజా పేరును మారుస్తాం
- ప్రతి బతుకమ్మ మోస్తుంది

2



> తెలంగాణ సంస్కృతిని అధికార కాంగ్రెస్ పార్టీ అవమానిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి బతుకమ్మను తొలగించడం ద్వారా రాష్ట్ర గుర్తింపును దెబ్బతీసిందని, తెలంగాణ సంస్కృతికి ద్రోహం చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే వరకు, తెలంగాణ తల్లి నుండి బతుకమ్మను లాక్కున్న దుష్టశక్తులను తరిమికొట్టే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆపదని ఆయన పునరుద్ఘాటించారు.



# తెలంగాణలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'

- జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం
- విద్యలో ముందంజలో తమిళనాడు
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- స్టాలిన్, ఉదయనిధిలకు అభినందనలు
- కరుణానిధి విజన్‌ను అమలు
- ఇందిరాగాంధీ కామరాజ్ ప్లాన్
- విద్యా విధానాన్ని దేశం అనుసరిస్తోంది


> చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో విద్యలో ముందంజలో తమిళనాడు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు సంతోషంగా ఉంది. అన్నాదొరై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధుల జన్మస్థలం తమిళనాడు అని అన్నారు. కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న స్టాలిన్, ఉదయనిధిలను అభినందిస్తున్నానని తెలిపారు. ఇందిరాగాంధీ కామరాజ్ ప్లాన్‌ను తీసుకువచ్చారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కామరాజ్ తమిళనాడులో తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం అనుసరిస్తోంది.. ఈ కార్యక్రమం తమిళనాడు యువతకు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉంటుంది.. తమిళనాడు అవలంభిస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం హృదయాన్ని తాకుతుంది.. తెలంగాణలోనూ ఈ స్కీమ్‌ను వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో ప్రారంభిస్తామని ప్రకటించారు. నాన్ ముదలవన్ (స్కిల్ డవెలప్‌మెంట్) రూ.10 వేల ఉపకార వేతనం ప్రభుత్వ కళాశాలలకు వెళ్లే బాలురు, బాలికలకు ఇచ్చే ఈ స్కీమ్‌లు ఉండడం అదృష్టం.. తమిళనాడు పేదలకు అండగా సీఎం స్టాలిన్ ఉన్నారు.. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకపరమైన బలమైన సంబంధం ఉంది.. 1991 సరళీకరణ తర్వాత సరళీకృత ఆర్థిక విధానాలతో తమిళనాడులో మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగం అభివృద్ధి చెందింది..తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలు అభివృద్ధి చెందాయి.. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు–తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయన్నారు. మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం.. మా రాష్ట్రంలో త్వరలో

మిగతా 2లో

# గ్రూప్-1 అభ్యర్థులకు నియామక పత్రాలు




- గ్రూప్ -1 అభ్యర్థుల జాబితా విడుదల
- టీజీపీఎస్సీ బుధవారం ప్రకటించింది
- మెరిట్, రిజర్వేషన్, రోస్టర్ ఆధారంగా
- 562 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక
- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా
- శిల్పకళా వేదికలో కార్యక్రమం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గ్రూప్ –1 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను టీజీపీఎస్సీ బుధవారం రాత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. పరీక్షలో వచ్చిన మార్కుల మెరిట్, రిజర్వేషన్, రోస్టర్ ఆధారంగా ఎంపికైన వారి వివరాలు వెల్లడించింది. 563 పోస్టులకు

మిగతా 2లో

# లిక్కర్‌లో రిజర్వేషన్

- లిక్కర్ షాపులకు నోటిఫికేషన్
- ఈ లైసెన్సులు 2027 వరకు
- అప్లికేషన్లు సెప్టెంబర్ 26 నుంచి
- అప్లికేషన్ ఫీజు రూ. 3 లక్షలకు
- గౌడ్,ఎస్సీ,ఎస్టీ కులాలకు రిజర్వేషన్
- ప్రభుత్వానికి రూ. 6,500 కోట్ల రెవెన్యూ
- లాటరీ ద్వారా అలాట్‌మెంట్ ప్రక్రియ

2





# తెలంగాణలో భారీ వర్షాలు

- రాష్ట్రానికి వాతావరణ శాఖ హెచ్చరిక
- భారీ వర్షాలు కురిసే ఛాన్స్
- వాతావరణ శాఖ హెచ్చరించింది
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- అధికారులకు పలు సూచనలు
- జిల్లాల కలెక్టర్లు అలెర్ట్‌గా ఉండాలి
- పునరావాస కేంద్రాలను ఏర్పాటు

2




vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం
26.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## తెలంగాణ సంస్కృతికి అవమానం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లో పీపుల్స్ ప్లాజాలో బీఆర్ఎస్ నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చివేయడం, బతుకమ్మను తొలగించడం ద్వారా ఇక్కడి ప్రజలు, సమాజం, సంప్రదాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం కించపర్చిందని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ గుర్తింపును తొలగించేలా చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పీపుల్స్ ప్లాజా పేరును బతుకమ్మ ప్లాజా'గా మారుస్తామని కేటీఆర్ అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను నిర్వహించుకోవడానికి వీలుగా ఈ ప్రదేశాన్ని శాశ్వత వేదికగా మార్చుతామని చెప్పారు. తెలంగాణ భాష, సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు కన్నారని గుర్తు చేశారు. ఒకప్పుడు అణచివేతకు గురైన తెలంగాణ మాండలికం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందిందని, ఈ భాషలోని పాటలు ప్రపంచవ్యా ప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. "వారసిగూడలో ఉన్నా, వాషింగ్టన్‌లో ఉన్నా, అమీర్‌పేట్‌లో ఉన్నా, అమెరికాలో ఉన్నా, ఖైరతాబాద్‌లో ఉన్నా, ఖతార్‌లో ఉన్నా, మన ప్రజలు మన మాతృభాషలో గర్వంగా మాట్లాడాలని కేసీఆర్ కోరుకున్నారు. అందుకే మనం ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాం" అని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ అమరవీరులకు కేటీఆర్ నివాళి అర్పించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను అర్పించిన పిల్లల చిరునవ్వులను ప్రతి బతుకమ్మ మోస్తుందని చెప్పారు. 26వ తేదీన పునరుద్ధరించిన బతుకమ్మ కుంటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించబోతోన్న నేపథ్యంలో కేటీఆర్ పేరు మార్పు వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో ఆక్రమణలకు గురైన చెరువు బతుకమ్మ కుంట. దీన్ని హైడ్రా పునరుద్ధరించింది. ఆక్రమణల నుంచి విడిపించింది. అక్రమ నిర్మాణాలను తొలగించింది. దీన్ని మరో ట్యాంక్ బండ్ గా డెవలప్ చేసింది రేవంత్ సర్కార్.

## మెట్రోని కొనేసిన రేవంత్ సర్కార్

మొదటి పేజీ తరువాయి

సూచించింది. ఇప్పుడు, తెలంగాణ ప్రభుత్వం ఈ మెట్రో నిర్వహణను చేపట్టనుంది. హైదరాబాద్ మెట్రో చరిత్రలోకి ఒక్కసారి వెళ్తే 2017లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్, 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఒక పెద్ద కల. 69 కిలోమీటర్లతో, మూడు కారిడార్లతో (రెడ్, బ్లూ, గ్రీన్) రూపొందించిన ఫేజ్-1, రోజువారీ 4 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తోంది. ఎల్ అండ్ టి, 2014లో ఈ ప్రాజెక్ట్‌కు 90 శాతం షేర్‌తో, ఇన్‌ఫ్రా నిర్వహణను చేపట్టింది. కానీ, 2025 సెప్టెంబర్ 14న వచ్చిన తాజా ప్రకటనలో, ఎల్ అండ్ టి తన షేర్‌ను విక్రయించాలని, నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకోవాలని భావించింది. కారణాలు? భారీ నష్టాలు - గత మూడేళ్లలో రూ.1,500 కోట్లు కోల్పోయిందని ఎల్ అండ్ టి సోర్సెస్ తెలిపాయి. ఫేజ్-2 ప్రాజెక్ట్ (అదనపు 76 కిలోమీటర్లు)తో ట్రాక్ షేరింగ్ సమస్యలు, ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉండటం, ఆపరేషనల్ ఖర్చులు పెరగడం వంటివి ప్రధానమైనవి. ఎల్ అండ్ టి ఎండీ, "ప్రభుత్వ మద్దతు లేకుండా నిర్వహణ భారం భరించలేకపోతున్నాము" అని తెలిపారు. ఈ నిర్ణయం, మెట్రో ప్రారంభం నుంచి 8 సంవత్సరాల తర్వాత వచ్చింది, ఇది ప్రభుత్వానికి కొత్త సవాల్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్ అండ్ టితో చర్చలు జరిపారు. సెప్టెంబర్ 22న, ప్రభుత్వం రెండు ప్రతిపాదనలు ప్రతిపాదించింది. ఒకటి, ఎల్ అండ్ టి షేర్‌ను ప్రభుత్వం కొనుగోలు చేసి, పూర్తి నిర్వహణ చేపట్టడంబీ రెండోది, షేర్‌ను ఇతర ప్రైవేట్ పార్టనర్‌కు బదిలీ చేయడం. కానీ, ఎల్ అండ్ టి 'అసమంజసమైన అంశాలు'గా వాటిని తిరస్కరించి, పూర్తి ఎగ్జిట్ అవ్వాలని కోరింది. దీంతో హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఎచ్ఎమ్ఆర్ఎల్) నిర్వహణను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ట్రాన్స్‌పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్, "మెట్రో ప్రజల ఆస్తి. ఎల్ అండ్ టి తప్పుకున్నప్పటికీ, ప్రభుత్వం సేవలను అందిస్తుంది" అని తెలిపారు. ఈ మార్పు జనవరి 2026 నుంచి అమలులోకి వస్తుందని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లో 4 లక్షల మంది ప్రయాణికులు మెట్రోపై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు దీనిపై ఆధారపడి ట్రావెల్ చేస్తున్నారు. ఎల్ అండ్ టి తప్పుకున్నప్పటికీ, ప్రభుత్వం దాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు 'పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ హీరో'గా మారుస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి మాట్లాడుతూ చెప్పినట్లు, "మెట్రో ప్రజల సౌకర్యం మొదటి ప్రాధాన్యం. ఎల్ అండ్ టి తప్పుకున్నా, సేవలు అందగా ఉంటాయి." రమేష్ అనే ప్రయాణికుడు మాట్లాడుతూ "మెట్రో మా రోజువారీ జీవితానికి అవసరం. ప్రభుత్వం చేపట్టడం మంచిదే, కానీ సేవలు మరింత పెంచాలి" అని అభిప్రాయపడ్డారు. పేరు చెప్పడానికి ఇష్టపడని మహిళా ఐటీ ఉద్యోగి మాట్లాడుతూ " దీన్ని మరో ఆర్టీసీలా మార్చకుండా ఉంటే మంచిది. రాజకీయ అవసరాల కోసం ఉచితంగా పాస్‌లు ఇతర రాయితీలు ఇచ్చి నిర్వహణ అధ్వాన్నంగా మార్చొద్దు." అని అన్నారు.

**ఈ నిర్ణయం వెనుక కారణాలు ఏమిటి?**

ఎల్ అండ్ టి ప్రకారం, మెట్రో నిర్వహణలో రూ.1,500 కోట్లు నష్టాలు వచ్చాయి. ప్రయాణికుల సంఖ్య 2019లో 2.5 లక్షలు నుంచి 2025లో 4 లక్షలకు పెరిగినప్పటికీ, ఖర్చులు పెరిగాయి. ఫేజ్-2తో ట్రాక్ షేరింగ్ వల్ల ఆపరేషనల్ ఇష్యూస్ పెరిగాయి. ప్రభుత్వ మద్దతు తక్కువగా ఉందని ఆరోపణలు. సెప్టెంబర్ 16న, ఎల్ అండ్ టి ఫార్మల్ రిక్వెస్ట్ పంపింది, ఇది మెట్రో ప్రాజెక్ట్‌కు 'మేజర్ సెట్‌బ్యాక్'గా మారింది. ఇదే తెలంగాణలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకురావడానికి మరో అడుగు పడింది.

## గ్రూప్-1 అభ్యర్థులకు నియామక పత్రాలు

మొదటి పేజీ తరువాయి

గాను 562 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. న్యాయ వివాదం నేపథ్యంలో ఓ పోస్టును విత్ హెల్డ్‌లో పెట్టినట్టు తెలిపారు. మార్కులు, పోస్టుల సంఖ్య, రిజర్వేషన్ల ఆధారంగా నియామక ప్రక్రియలో కొత్త సంస్కరణలు అమలు చేసింది టీజీపీఎస్సీ. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగానియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో ఈ రోజు సీఎస్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్-1 ద్వారా ఎంపికైన 562 మంది అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్లు అందజేయనున్నట్టు సిఎస్ తెలిపారు. ఈ గ్రూప్-1 పోస్టుల కింద దాదాపు 18 శాఖలకు చెందిన ఉద్యోగాలు ఉన్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉండడంతో.. రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 ఏళు సర్వీస్ లో ఉంటారు కాబట్టి.. వారికి ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీ వర్షాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే రాష్ట్రంలో మరింతగా వర్షాలు కురుస్తాయని... పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో... అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలర్ట్‌గా ఉండి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. అవసరమైన పక్షంలో, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని కాజ్‌వేలను పరిశీలించి, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందుగానే ట్రాఫిక్‌ను నిలిపివేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, ప్రాణనష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ, విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. వర్షం కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రావద్దని సూచించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇక, గురువారం, శుక్రవారం తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం రోజున రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక, రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.శుక్రవారం రోజున రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక, రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## ఎన్నికలే ఎజెండా..

**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నేతలతో కీలక భేటీ నిర్వహించారు. ఎర్రవల్లి నివాసంలో గురువారం జరిగిన ఈ భేటీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం కేడర్‌తో జరుగుతున్న సమావేశాల వివరాలను కేటీఆర్ వివరించారు. పోలింగ్ బూత్ స్థాయిలో ప్రతి ఓటర్‌ను చేరుకునేలా పార్టీ యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని కేసీఆర్ ఆదేశించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి రిజర్వాయర్ ఎత్తు పెంపుతో కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగే నష్టం గురించి ప్రజలకు వివరించాలని సూచించారు.

# తెలంగాణలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'

మొదటి పేజీ తరువాయి



జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, 27 శాతం ఎస్సీ, ఎస్టీలకు, మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం.. భారతీయులంతా తమిళనాడు విద్యా విధానంతో స్ఫూర్తి పొందారు.. దేశంలో మొట్టమొదటగా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించింది తమిళనాడు రాష్ట్రమే.. తమిళనాడు అమలు చేస్తున్న విద్యా విధానం మాకు ప్రేరణ కలిగించింది.. దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచింది.. తెలంగాణలో మా ప్రభుత్వం, నేను విద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. ముఖ్యమంత్రిగా ఉన్నా విద్యా శాఖను నా దగ్గరే ఉంచుకున్నా.. మా రాష్ట్రంలో నైపుణ్యత పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించామన్నారు. తెలంగాణ నుంచి ప్రతి ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు.. నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.. పీపీపీ విధానంలో ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.. దానికి ఛైర్మన్‌గా ఆనంద్ మహేంద్రను నియమించాం. కార్పొరేట్ సంస్థల అధిపతులను డైరెక్టర్లుగా నియమించామని సీఎం రేవంత్ తెలిపారు.

## లిక్కర్‌లో రిజర్వేషన్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం 2025-27 లైసెన్స్ పీరియడ్ కోసం 2,620 రిటైల్ లిక్కర్ (A4) షాపులకు కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ లైసెన్సులు డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు రెండు సంవత్సరాల పాటు చెల్లుబాటవుతాయి. అప్లికేషన్లు సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు స్వీకరిస్తారు, లాటరీ అక్టోబర్ 23న జరుగనుంది. అప్లికేషన్ ఫీజు రూ. 3 లక్షలకు పెంచారు. కంపెనీలు, పార్ట్‌నర్‌షిప్‌లకు అర్హత ఇవ్వడం, వాక్-ఇన్ స్టోర్‌లకు అదనపు ఫీజు వంటి మార్పులు చేశారు. ఈ నోటిఫికేషన్‌తో ప్రభుత్వం రూ. 6,500 కోట్ల రెవెన్యూ ఆశిస్తోంది. గౌడ్, ఎస్సీ, ఎస్టీ కులాలకు రిజర్వేషన్లు కొనసాగుతాయి.

**కొత్తగా దుకాణాల సంఖ్య పెంచడం లేదు...**

తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఆగస్టు 20న జారీ చేసిన ఈ నోటిఫికేషన్ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 2,620 లిక్కర్ షాపులకు లైసెన్స్‌లు ఇస్తారు. ఇప్పటి వరకూ ఉన్న దుకాణాలే. కొత్తగా దుకాణాలను పెంచలేదు. అయితే, అప్లికేషన్ ఫీజు మునుపటి రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షలకు పెంచారు. ఒకే షాప్‌కు ఎన్నైనా అప్లికేషన్లు సమర్పించవచ్చు, కానీ ప్రతి అప్లికేషన్‌కు రూ. 3 లక్షలు చెల్లించాలి.

**జిల్లాల్లో లాటరీ తీయనున్న కలెక్టర్లు...**

అలాట్‌మెంట్ ప్రక్రియ లాటరీ ద్వారా జరుగుతుంది. డిస్ట్రిక్ట్ కలెక్టర్లు ఈ లాటరీలను నిర్వహిస్తారు. అప్లికేషన్లు సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు స్వీకరిస్తారు, విజేతలు అక్టోబర్ 23న ప్రకటిస్తారు. దుకాణానికి ఎవరూ అప్లయ్ చేయకపోతే ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ లేదా తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆ షాపులను నేరుగా నడపవచ్చు లేదా మళ్లీ నోటిఫై చేయవచ్చు.

**గౌడ్, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల ద్వారా దుకాణాలు...**

రిజర్వేషన్లు, అర్హతలు మొత్తం 2,620 షాపుల్లో గౌడ్ కులానికి 15 శాతం (సుమారు 393 షాపులు) షెడ్యూల్డ్ కులాలు (SC): 10 శాతం (సుమారు 262 షాపులు) షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ST): 5 శాతం (సుమారు 131 షాపులు) మునుపటి లైసెన్స్‌లు ఉన్నవారు, కంపెనీలు, పార్ట్‌నర్‌షిప్ ఫర్మ్‌లు అప్లై చేయవచ్చు. రిటైల్ సేల్ ఎక్సైజ్ ట్యాక్స్ మునుపటివలెనే ఉంటుంది - హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో రూ. 1.1 కోట్లు, ఇతర ప్రాంతాల్లో రూ. 50 లక్షలు నుంచి రూ. 1.1 కోట్ల వరకు. వాక్-ఇన్ స్టోర్‌లు కొనసాగుతాయి. అదనపు రూ. 5 లక్షలు చెల్లించి షాపులను వాక్-ఇన్‌గా మార్చవచ్చు. ఇలాంటి స్టోర్‌లలో గ్లాసులు, కార్క్‌స్క్రూలు, ఐస్ బకెట్లు, ట్రేలు వంటి లిక్కర్ యాక్సెసరీలు విక్రయించవచ్చు. అన్ని షాపులు ఎంఆర్‌పీ ప్రకారమే విక్రయించాలి, దానికి విరుద్ధంగా చేస్తే తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్, 1968 ప్రకారం శిక్షిస్తారు. ఆసక్తిగలవారు excise.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా అప్లై చేయవచ్చు.

## భారత్‌కు కొత్త అస్త్రం

మొదటి పేజీ తరువాయి

ఎటువంటి ముందస్తు షరతులు లేకుండా క్షిపణిని ఎక్కడికైనా తరలించవచ్చని తెలిపారు. తక్కువ దృశ్యమానత, అతి తక్కువ సమయంలోనూ ఈ క్షిపణిని ప్రయోగించవచ్చు. ఇంటర్మీడియట్ రేంజ్ అగ్ని-ప్రైమ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించినందుకు డీఆర్‌డీవో, స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ (SFC), సాయుధ దళాలకు రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. ఈ క్షిపణి ప్రయోగం విజయవంతం కావడంతో... రైలు ఆధారిత మొబైల్ నెట్‌వర్క్ నుంచి క్షిపణులను ప్రయోగించే సామర్థ్యం ఉన్న ప్రపంచంలోని అతి కొద్ది దేశాల సరసన భారత్ చేరిందని చెప్పారు. అయితే ఈ పరీక్ష-ప్రయోగ స్థానాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించలేదు. ఈ ప్రయోగాన్ని డీఆర్‌డీవో సీనియర్ శాస్త్రవేత్తలు, స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ అధికారులు వీక్షించారు. అయితే అగ్ని ప్రైమ్ క్షిపణికి సంబంధించిన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం... ఈ నెక్ట్స్ జనరేషన్ క్షిపణి... పాకిస్తాన్, చైనాలోని పెద్ద ప్రాంతాలను కవర్ చేసేలా 2,000 కిలోమీటర్ల వరకు పరిధిలోని లక్ష్యాలను ఛేధించగలదు. లక్ష్యాలను ధ్వంసం చేయగలదు. భారతదేశం మొదటిసారిగా రైలు ఆధారిత మొబైల్ లాంఛర్ నుంచి ఈ క్షిపణిని ప్రయోగించినందున దీనిని శత్రువులకు హెచ్చరిక సంకేతంగా పరిగణిస్తున్నారు. భవిష్యత్తులో భారత సైన్యం యుద్ధం లాంటి పరిస్థితుల్లో సరిహద్దు ప్రాంతాలకు దీన్ని త్వరగా రవాణా చేసేందుకు అవకాశం ఉంటుంది. లక్ష్యం సరిగ్గా కనిపించకపోయినా, క్షిపణిని సాధ్యమైనంత తక్కువ సమయంలో ప్రయోగించవచ్చు. ఇక, ఈ క్షిపణి అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలు, రక్షణ విధానాలతో సహా అన్ని స్వతంత్ర ప్రయోగ సామర్థ్య లక్షణాలతో కూడినదని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# స్థానిక సమరానికి రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయనుంది. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల సంఘం ఆగమేఘాలపై ఎన్నికల షెడ్యూల్‌ను జారీ చేసే అవకాశాలు ఉన్నాయని, ఆ మరుసటి రోజే నోటిఫికేషన్ కూడా వెలువడవచ్చునని తెలుస్తోంది. ఈ జీవో జారీలో ఒక కీలకమైన ప్రక్రియ ఇమిడి ఉంది. ముందుగా, విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ లేదా ప్రణాళిక శాఖ ఒక జీవోను జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. ఆ తర్వాతే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన జీవోను ఇవ్వాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే, ఈ రెండు జీవోలు కూడా వెంటవెంటనే వెలువడే అవకాశాలను కొట్టిపారేయలేమని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ఈ ఉత్తర్వులను 2018 పంచాయతీరాజ్ చట్టంలో చేసిన సవరణలకు అనుగుణంగా ప్రభుత్వం విడుదల చేయనుంది.

**పకడ్బందీగా రిజర్వేషన్ల ప్రక్రియ**

ఈ ఎన్నికల సన్నాహాల్లో రిజర్వేషన్ల ఖరారును అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని చూస్తున్నారు. వార్డు సభ్యుల స్థానం నుంచి జడ్పీ చైర్‌పర్సన్ వరకు అన్ని స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించే సీట్లను ఆయా సామాజిక వర్గాల జనాభా శాతాన్ని బట్టి ఇప్పటికే ఖరారు చేశారు. ఈ ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు.రిజర్వేషన్ల ఖరారులో ఏమైనా తప్పొప్పులు ఉంటే సరిచూసుకునేందుకు బుధవారం వరకు జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.ఆ మేరకు కలెక్టర్లు ఖరారైన రిజర్వేషన్లు, జనాభా, సామాజిక వర్గాల వివరాలను మరోసారి పరిశీలించారు. ఈ వివరాలన్నింటినీ సీల్డ్ కవర్లలో భద్రపరిచి ఉంచగా, ఒక సెట్‌ను బుధవారం రాత్రి ప్రభుత్వానికి అందజేశారు.ఈ అందిన సమాచారాన్ని పంచాయతీరాజ్ శాఖ క్రోడీకరించి, గురువారం సాయంత్రానికి సమగ్ర నివేదికలను ప్రభుత్వానికి అందించనుంది. బుధవారం సచివాలయంలోని పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో పీఆర్ఆర్‌డీ డైరెక్టర్, ఇతర అధికారులు జీవో జారీకి అవసరమైన కసరత్తును నిర్వహించారు. అంతకుముందు జిల్లా స్థాయిలో జరిగిన రిజర్వేషన్ల ఖరారు కసరత్తును కూడా సీఎస్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి, పీఆర్ఆర్‌డీ డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షించినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్ల గణాంక వివరాలు: ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా ఖరారు చేశారు. అయితే, బీసీ రిజర్వేషన్లను కులగణన (ఎస్ఈఈఈపీసీ) సర్వే 2024 ప్రకారం పూర్తి చేశారు. అంతేకాకుండా, షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. అన్ని కేటగిరీలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయడం జరిగింది.

**ఎన్నికల యంత్రాంగం రెడీ**

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన లాజిస్టికల్ ఏర్పాట్లను ముమ్మరం చేయడం ప్రభుత్వ వ్యూహంలో అత్యంత కీలక భాగం. ఇది యంత్రాంగం సంసిద్ధతను తెలియజేస్తుంది. గ్రామ, మండల, జడ్పీటీసీల వారీగా పోలింగ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వివరాలను సిద్ధం చేశారు.ఆయా కేంద్రాలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులు (ROs), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సామగ్రి, మరియు యంత్రాంగానికి సంబంధించిన జాబితాలు కూడా సిద్ధమయ్యాయి. ఎన్నికల నిర్వహణకు అవసరమైన శిక్షణకు సిద్ధంగా ఉండాలంటూ పంచాయతీరాజ్ శాఖ నుంచి జిల్లా కలెక్టర్లకు, ఎంపీడీవోలు సహా ఇతర అధికార యంత్రాంగానికి బుధవారం సాయంత్రం సందేశాలు వెళ్లాయి. గ్రామాల వారీగా అవసరమైన బ్యాలెట్ బాక్సులు, అత్యవసరం కోసం వినియోగించే బాక్సులను కూడా ఇప్పటికే మండలాలకు చేరవేశారు. నమూనా బ్యాలెట్ పత్రాలు కూడా మండలాలకు చేరాయని, నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక, ఖరారైన అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల ప్రకారం బ్యాలెట్ పత్రాలను ముద్రించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమగ్ర సన్నాహాలు, ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే, నిమిషాల వ్యవధిలో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలను ఈ నెలాఖరుకల్లా (సెప్టెంబర్ 30లోగా) నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం అత్యంత వేగంగా రిజర్వేషన్ల జీవోను విడుదల చేసేందుకు కసరత్తు చేస్తోంది. అయితే, న్యాయస్థానంలో బీసీలకు 42 శాతం జీవో నిలబడకపోయినా, లేదా ఇతర ఆటంకాలు ఏవైనా ఎదురైనా ఎన్నికలు ఆగే అవకాశం ఉందని కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు, ఎన్నికల నిర్వహణకు జరుగుతున్న కసరత్తు, రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టుకు తెలియజేసి, ఎన్నికల నిర్వహణకు మరింత గడువు అంటే నవంబర్ ఆఖరులోగా నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి కోరే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల ప్రజలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కేంతవరకు అందరూ కలిసి కాపలా కాద్దామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఇప్పటికే సభలో ప్రకటించారు.

**తొలుత ఏ ఎన్నికలు?**

స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని వ్యవహారాలు పూర్తి కావడంతో, మొదట ఏ ఎన్నికలు నిర్వహిస్తారు అనే చర్చ తెరపైకి వచ్చింది. అధికార వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని, ఆ తరువాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తారని పేర్కొంటున్నారు. మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, సర్పంచ్ ఎన్నికలు రెండు దశల్లో ఉండొచ్చనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా, తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించి, ఆ తర్వాత రెండో దశలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన ఆనవాయితీని ఇక్కడ అధికార వర్గాలు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా అదే ఆనవాయితీని కొనసాగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యేక జీవో విడుదలైన అనంతరం, ఏ ఎన్నికలు మొదట నిర్వహిస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి మరింత స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో పెరిగిన 'లోకల్ జోష్'**

ప్రభుత్వం స్థానిక ఎన్నికల సమరానికి రంగం సిద్ధం చేస్తుండడంతో, క్షేత్రస్థాయిలో ఎన్నికల జోష్ మొదలైంది. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తిగా ఉన్న ఆశావహులు ఇప్పుడు రిజర్వేషన్ల ఖరారు అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తమ గ్రామం, మండలంలో ఏ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లను కేటాయించారనే వివరాలను తెలుసుకునేందుకు మండల అధికారుల నుంచి జిల్లా అధికారుల వరకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. గతంలో ఉన్న రిజర్వేషన్లు ఈ దఫా మారబోతున్నాయనే అంచనాలతో, ఎవరికివారు తమకు ఈసారి అవకాశం వస్తుందో, రాదోనంటూ లెక్కలు వేసుకుంటున్నారు. మొత్తంమీద, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ కానున్న ఈ జీవో, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు గట్టి పునాది వేయనుంది. పకడ్బందీ వ్యూహం, సాంకేతిక సంసిద్ధత, వేగవంతమైన నిర్ణయాత్మకతతో ప్రభుత్వం ముందుకు కదులుతోంది. ఈ స్థానిక సమరం రాష్ట్ర రాజకీయ చిత్రపటంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించనుంది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం
26.09.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకి ఘన నివాళులు

### హయత్‌నగర్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు, నాయకులు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

భారతమాత ముద్దుబిడ్డ, ఏకాత్మ మానవవాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తిప్రదాత పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ బీజేపీ ప్రెసిడెంట్ గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని తన కార్యాలయం వద్ద ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి, మొక్కలు నాటుతూ ఆయన జ్ఞాపకార్థం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా (అర్బన్) ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధా న కార్యదర్శి గోవింద చారి, డివిజన్ కార్యవర్గ సభ్యులు వస్పరి వెంకటేష్, సుజాత, సైదమ్మా, ఈటబోయిన నర్సింహా, రాములు యాదవ్, కొండల్ రెడ్డి, అరుణ్, బీజేవైఎం సీనియర్ నాయకులు ఎర్ర ప్రేమ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, విశాలభారతి:** అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ లో అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ధర్నాను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, విశాలభారతి:**




మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గంగాదేవి సైదులు అధ్యక్షతన చౌటుప్పల్ మరియు నారాయణపురం మండల కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్మెంట్ను ప్రకటిస్తూ అట్లాగే రూట్ మ్యాప్ ఇస్తూ సర్వే నెంబర్లతో సహా ఇవ్వటం వలన ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి రైతులు అనేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ అనేక రూపాలలో రాస్తారోకోలు ఎమ్మార్వో ఆఫీస్ లో ముందు ధర్నాలు ఆర్డిఓ ఆఫీస్ ధర్నాలు అట్లాగే ఎమ్మెల్యేలు ఎంపీల దగ్గరికి వెళ్లిన ప్రయోజనం కనిపించట్లేదు ముఖ్యంగా ఈ త్రిపుర అలైన్మెంట్ మ్యాపు లో ఉన్నటువంటి భూముల పట్టాదారులు మొత్తం పేద రైతాంగం ఒక్కొక్కరికి రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉన్నటువంటి పేదలు మాత్రమే ఉన్నారు. ఇట్టి పేద రైతులు అట్టి భూములపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇది కేవలం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసమే ఈ త్రిపుర అలైన్మెంట్ను చేస్తున్నారని ఇది పేద రైతుల కోసం కాదని ఇది పేదరిక రైతుల కోసం కాదని అందుకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిత్యం వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నటువంటి మా పేద రైతుల పొట్ట కొట్టొద్దని రైతులు తీవ్రమైనటువంటి ఆందోళన గురవుతున్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆలోచించి పేద రైతులకు భూములు జోలికి రావద్దని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొట్టొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అందుకని ఈనెల 27న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను వెంటనే మార్చాలని పేద రైతుల భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తాము. ఈ ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాస చారి, నారాయణపు రం సిపిఎం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నర్సిరెడ్డి, సిపిఎం చౌటుప్పల నారాయణపురం మండలం కార్యదర్శి వర్గ సభ్యులు, చింతకాయల నరసింహ, ఐతరాజు గాలయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలతో బతుకమ్మ సంబరాలు

**కురవి, విశాలభారతి:**

కురవి మండలం బంచరాయితండ గ్రామ పంచాయతీలో గురువారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి వన్ సెంటర్, టూ సెంటర్ కలిసి పిల్లలు, తల్లులు, గ్రామస్తులతో ఉత్సాహంగా సంబరాలు జరిపారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ ఆటపాటలు, నృత్యాలు గ్రామాన్ని ఉత్సవ వాతావరణంలో ముంచాయి. ఈ సందర్భంగా అంగన్వాడి వన్ సెంటర్ టీచర్ లక్ష్మీబాయి మాట్లాడుతూ “బతుకమ్మ పండుగ మన ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక, పిల్లలకు చిన్ననాటి నుంచే సంప్రదాయాలపై అవగాహన కలిగించే అవకాశం” అని అన్నారు. అంగన్వాడి టూ సెంటర్ టీచర్ రాధాబాయి మాట్లాడుతూ “అమ్మలతో పాటు పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకం, బతుకమ్మ సాంప్రదాయాలు తరతరాలుగా కొనసాగాలని మన అందరం కృషి చేయాలి” అని అభిప్రాయపడ్డారు. అనంతరం గ్రామ కార్యదర్శి యాకూబ్ పాషా మాట్లాడుతూ “గ్రామ పంచాయతీ తరఫున ఇలాంటి సంబరాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం. బతుకమ్మ పండుగ మన ఐక్యతకు ప్రతీక, గ్రామస్తులందరూ కలసి జరుపుకోవడం విశేషం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ చిన్ని, అంగన్వాడి ఆయాలు శాంత, సరిత, గ్రామ సిబ్బంది పప్పి, తల్లులు, చిన్నారులు, పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

## కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**మహబూబాబాద్, విశాలభారతి:**

జిల్లా కేంద్రంలోని సాయి దత్త (హర్ష) ఒకేషనల్ జూనియర్ కళాశాల లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కళాశాల కరస్పాండెంట్ ముద్ద మల్లేష్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ రచ్చ చంద్రమౌళి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు అధిక సంఖ్యలో హాజరై పూలతో అద్భుతమైన బతుకమ్మలను పేర్చి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించారు. పల్లె గీతాలు, సాంప్రదాయ క్రీడలతో కళాశాల ప్రాంగణం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ముద్ద మల్లేష్ మాట్లాడుతూ, “తెలంగాణ సాధనలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పండుగ మరింత ప్రాచుర్యం పొందింది. మన జీవన విధానం, సంప్రదాయాలు, సాంస్కృతిక విలువల ప్రతిబింబమే ఈ ఉత్సవం. యువతలో ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో బతుకమ్మ ప్రధాన పాత్ర పోషిస్తుంది” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, రాము, నాగశివ, లావణ్య, సుధారాణి, జ్యోతి, పావని, సోన తదితరులు చురుకుగా పాల్గొని వేడుక విజయవంతం చేశారు.





## దుస్తులు పంపిణీ చేసిన రిటైర్డ్ ఉద్యోగి

**తిరుమలగిరి, విశాలభారతి:**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి మున్సిపల్ బ్రాండ్ అంబాసిడర్ ఎండి రెహమాన్ అలీ గురువారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. మున్సిపల్ కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి మానవతావాది ఉదార స్వభావం కలిగి సామాజిక పరివర్తన కలిగిన నిరుపేదలకు కార్మికులకు తనవంతుగా సొంత ఖర్చులతో పదిమందికి సేవ చేయాలని ఉద్దేశంతో మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. అలాగే రెహమాన్ అలీ ప్రతి రంజాన్ మాసం సందర్భంగా నిరుపేద ముస్లింలకు ప్రతి సంవత్సరంతో పాటు కిరాణా సామాగ్రిని అందజేస్తూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. నేడు అదే స్వభావంతో మున్సిపల్ పరిధిలోని వీధులు మురుగునీటి కాలువలు చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తూ మున్సిపల్ నగరాన్ని అందంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్న మున్సిపల్ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులతో పాటు మున్సిపల్ సిబ్బంది రెహమాన్ అలీ ఉదార స్వభావానికి మెచ్చుకొని హర్షం వ్యక్తం చేశారు. అలాగే శతాధిక వృద్ధుడు కొంపెల్లి వీరయ్యను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ ,మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ శోభ, రిటైర్డ్ టీచర్ వంగాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా కసరత్తు

**పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలోని సౌటకుంట ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ ప్రాంతంలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై హైడ్రా టీమ్స్ కసరత్తు ప్రారంభించాయి. సౌటకుంట పరిధిలో విఆర్సీ కన్వెన్షన్ పక్కన ప్రభుత్వ భూమిలో గోదాం నిర్మాణం జరుగుతోందని పెద్ద అంబర్‌పేట్ మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి మంగళవారం హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదు ఆధారంగా హైడ్రా అధికారులు వెంటనే స్పందించి సంబంధిత రెవిన్యూ, మున్సిపల్ శాఖలతో సమన్వయం చేస్తూ పరిశీలనలు చేపట్టారు. ఫీల్డ్ ఇన్స్పెక్టర్ సౌటకుంటకు చేరుకొని, కుంట ఎఫ్‌టిఎల్ మరియు బఫర్ జోన్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. ఫిర్యాదుదారు అందజేసిన మ్యాపులు, ఫోటోలు, ఆధారాలను సేకరించి పూర్తి వివరాలు నమోదు చేసుకున్నారు. అధికార వర్గాలు అక్రమ నిర్మాణాలపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### డీఎంహెచ్ఓ రవి రాథోడ్

**తొర్రూరు, విశాలభారతి:**



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి మహిళా ఉద్యోగులు ఆడి పాడి సందడి చేశారు. మహిళలంతా వలయాకారంలో చేరి ఆడి పాడారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు. డీసీహెచ్ ఎస్ డాక్టర్ చింత రమేష్, తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు లతో కలిసి డిఎంహెచ్వో మాట్లాడారు. పూలనే దేవుళ్లుగా కొలిచే పండగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా పండుగ నిలుస్తుందని తెలిపారు. డాక్టర్ చింతా రమేష్ ,డాక్టర్ సుగుణాకర్ రాజు లు మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమంగా బతుకమ్మలను తీర్చిన ఆరోగ్య సిబ్బందికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, వైద్యులు డాక్టర్ పంచగిరి గిరిప్రసాద్, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ గద్దం రాజు, డాక్టర్ నందనా దేవి, డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ సన్నిధికి వంట సామాగ్రి అందజేసిన మాజీ కౌన్సిలర్

### గ్యారల శ్రీనివాస్ గౌడ్

**పెద్ద అంబర్‌పేట్ , విశాలభారతి:**

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ, గౌరెల్లి గ్రామంలోని స్వయంభు శ్రీ స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు గోవర్ధనం నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పుణ్యకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఛైర్మన్ నెల్లూరీ రాజు, వైస్‌ఛైర్మన్ చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లు గ్యార దివ్యదాస్, నిరుడు రాజు ముదిరాజ్, చెట్టిగారి రాజేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ ఆలయానికి వంట సామాగ్రిని విరాళంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ, “గౌరెల్లి గుట్టపై వెలిసిన స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రార్థిస్తే భక్తుల కష్టాలు తొలగి సుఖ సంతోషాలు కలుగుతాయి. అలాంటి స్వామివారి సన్నిధికి వంట సామాగ్రిని సమర్పించడం నాకు ఆనందాన్ని కలిగించింది. పెద్ద అంబర్‌పేట్ పరిధిలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాను” అని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గౌరెల్లి గ్రామ ప్రజలు మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐలమ్మ జయంతిని జయప్రదం చేయండి

**తిరుమలగిరి, విశాలభారతి:**




తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మండల రజక సంఘం ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను జయప్రదం చేయా లని తిరుమలగిరి మండల రజక సంఘం అధ్య క్షులు పులిమామిడి సోమయ్య తెలిపారు గురు వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు, కుల సం ఘాలు, సామాజిక ఉద్యమకారులు అందరూ హాజ రైకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనుకోరారు.



## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన టిపిసిసి జాయింట్ కన్వీనర్

**ఉప్పల్, విశాలభారతి:**

హైదరాబాదులోని డిఎస్ఎస్ భవన్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గౌరవనీయులు నగరి ప్రితం ని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి జాయింట్ కన్వీనర్ నరేష్ కుమార్ అనంతరం రాబోవు రోజుల్లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ ప్రజల పేదరిక నిర్మూలనాలకు స్వయం సహాయక సేవల గురించి మాట్లాడడం జరిగింది బచ్చన్నపేట మండలంలో వెనుకబడిన ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ లోన్ల ద్వారా ఉపాధి అవకాశాలు అందుతాయని కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం హామీ ఇచ్చారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
26.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

### కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి:**

స్వచ్ఛతా హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పురపాలక సంఘం నందు సఫాయిమిత్ర సురక్ష శివర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పరిశుద్ధ కార్మికులకు అందరికి దుస్తువులు, రెయిన్ కోట్లను కమిషనర్ జి.వెంకట్ రాంరెడ్డి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతి ఒక్క కార్మికుడు కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని,చౌటుప్పల్ పట్టణానికి మంచి పేరును తేవాలని ఆశిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి,జూనియర్ అసిస్టెంట్ రవీందర్,వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,మెప్మా టిఎంసి కవిత, జవాన్ నరసింహ అంజయ్య పారిశుద్ధ్య విద్యుత్ వాటర్ సప్లై విభాగం కార్మికులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి

**నాచారం, విశాలభారతి:**

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ ఈస్ట్ లో 10 లక్షల రూపాయలతో మరియు కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీలో 6.5 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ ,డిజిఎం సతీష్ , మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక నాలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# సికింద్రాబాద్ రైల్వే పార్సిల్ రవాణాలో మోసం

### రైల్వే స్టేషన్ పదవనంబర్ ప్లాట్ ఫారం పార్సిల్ రవాణా ఆఫీస్లో అవకతవకలు.

### వ్యాపారస్తుల్లో అలజడి, సరుకు రవాణాకు భద్రత ఎలాంటి బిల్లులు రసీదులు లేకపోవడం గమనార్హం.

**సికింద్రాబాద్, విశాల భారతి:**

సికింద్రాబాద్ స్టేషన్ పదవ నంబర్ ప్లాట్ ఫారం నుండి ఏదైనా సరుకు రావణాకు వెసులుబాటు ఉన్న సంగతి విధితమే. ఐతే రైల్వే శాఖలో సరుకు రవాణా జరుగుతున్నా ఆఫీస్ నుండి ఎలాంటి ఆధారాలు ఇన్వాయిస్, బిల్స్, లేకుండానే సరుకు రవాణా జరగటం అనేది ఆశ్చర్య చకితంగా ఉండటం విశేషం. స్టేషన్ పదవ నంబర్ ప్లాట్ ఫారం నుండి కొన్నేండ్ల నుండి సరుకు రవాణా జరుగుతున్నప్పటికి ఇలా ఎంతమంది వ్యాపారస్తులకు మోసం జరిగి ఉండవచ్చున్నది ప్రశ్నర్ధకంగా మారింది.సరుకు రవాణా బాదితుడగు




నదీమ్ అక్తర్ స్వరాష్ట్రం బాంగ్లాదేశ్ నివాసి వ్యాపార నిమిత్తం హైదరాబాద్ ఎల్ బీ నగర్ లొ నివాసం ఉంటూ తల నీలాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.బాధితుడగు నదిమ్ అక్తర్ కథనం ప్రకారం గతంలో ఇతను కొన్నిసార్లు ఇదే సికింద్రాబాద్ రైల్వే పదవ నంబర్ ప్లాట్ ఫారం హైదరాబాద్ నుండి సరుకు రవాణా చేస్తూ ఉంటాడు. అదేక్రమంలో ఈ నెల సెప్టెంబర్ 18 వ తేదీన సుమారు నాలుగున్నర లక్షల సొమ్మును కొనుగోలు చేసి వ్యాపార నిమిత్తం సికింద్రాబాద్ నుండి కల్కత్త కు పార్సిల్ రవాణా చేసాడు. అనంతరం ఒప్పందం ప్రకారం మరుసటి రోజు కోల్కతాలో సరుకు గమ్యాస్థానానికి చేరుకొవాల్సి ఉండగా చేరక పో వడం తో బాధితుడు పదవ నంబర్ పార్సిల్ ఆఫీస్ కు వచ్చి ఆరా తీయగా రేపు రమ్మని పంపించేయడం ఇలా చక్కర్లు కొడుతున్న క్రమంలో బెదిరింపులకు గురించేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎవరైతే ఈ పార్సిల్ ఆఫీస్ కు కర్త, కర్మ, క్రియ బాధ్యతలు చేపట్టేది అక్రమ్ అనే వ్యక్తి ఇతను గత కొన్ని ఏండ్లుగా రైల్వే శాఖనుండి కోచ్ లీజర్ గా ఉండి ఈ వ్యవహారం నడుపుతున్నట్టు సమాచారం ఉందని రైల్వే నిబంధనలకు విరుద్దంగా ఎలాంటి ఆధారాలు లేకుండా సరుకు రవాణా కు బిల్స్ లేకుండా ఇలా సరుకు రవాణా చేస్తుండటంలో అనుమానాలకు తావిస్తుందని అనంతరం బాధితుడు జి ఆర్పీ పోలీసులను ఆశ్రయించగా తదనంతరం జరిగిన పరిణామాలు జిఆర్ పి సిదిబ్బంది పట్టించుకోక పోవడం ఇంకా బలమైన అనుమానాలకు తావిస్తుందని బాధితుడు సొమ్మును పోగొట్టుకొని తీవ్ర మనస్తాపం కలుగుతుందని రైల్వే ఉన్నతా ధికారులను, రైల్వే డీ ఆర్ యమ్, జి యమ్ సైతం చొరవ చేసుకొని తక్షణమే బాధ్యుడుగు అక్రమ్ పై చర్యలు చేపట్టి న్యాయం జరిగేలా చూడాలని వేడుకుంటున్నాడు.



## ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడ మేదయాల్ ఉపాధ్యాయ లక్ష్యం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగ పాణి

**సికింద్రాబాద్, విశాలభారతి:**

ప్రభుత్వ పథకాలను చిట్ట చివరి దశ వరకు పేద ప్రజలకు అందించడమే అంత్యోదయ పథకం లక్ష్యమని ,జనసంగ్ నేత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ద్యేయం అని జిల్లా ప్రధాన కార్యదర్శి కాంటెస్ట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి అన్నారు. గురువారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ని పురస్కరించుకొని సీతాఫల్మండి అంబేద్కర్ విగ్రహం చౌరస్తా లో ఆయన చిత్ర పటా నికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. డివిజన్ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తో పాటు కనకట్ల హరి, అంబాల రాజేశ్వరరావు, నగరపు శ్యామ్, అజయ్ నాయుడు, కుమారస్వామి, మురళి, రమేష్, చంద్రమోహన్, మహేష్,దేవుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్‌లో పిప్రి గ్రామస్తుల ఆత్మీయ సమ్మేళనం





**ఆర్మూర్, విశాలభారతి:**

బతుకుదేరువు కోసం ఇజ్రాయిల్ వెళ్లిన పిప్రి గ్రామస్తులు గురువారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇటీవల మన తెలంగాణ ప్రాంతంలో మొదలెట్టిన కండువాలు వేసుకునే సాంప్రదాయం జరుపుకున్న సంగతి తెలిసిందే క్రమేణ ఈ సంప్రదాయాన్ని ఇజ్రాయిల్లో పిప్రి గ్రామస్తులు లూనా పార్కులో అందరూ కలుసుకుని కండువలు వేసుకున్నారు . ఆత్మీయంగా కలుసుకొని మంచి చెడుల గురించి చర్చించుకున్నారు అనంతరం సహాపంక్తి భోజనం చేశారు. ఆనందంగా గడిపారు కష్టనష్టాలలో ఒకరికొకరు తోడుగా నిలిచే అనుబంధాన్ని ఆత్మీయతను ఐక్యతను కొనసాగిద్దామని ప్రతిజ్ఞ చేశారు కార్యక్రమంలో పిప్రి గ్రామస్తులు రవి యాదవ్ ,మోర్తాడ్ శేఖర్, రాము, రాజు కుమార్, నరేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## కుషాయిగూడలో పర్యటించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

**కాప్రా, విశాలభారతి:**

కుషాయిగూడ లోని డా. బీఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావ్ ఫులే, బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాల చుట్టూ సుందరీకరణ పనులను దసరా పండుగ అనంతరం ప్రారంభిస్తామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా కుషాయిగూడ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ని సన్మానించారు.




## శిలపాలకాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బిఆర్ఎస్ మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం

**మునుగోడు, విశాలభారతి:**

మండల పరిధిలోనికొరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని దుండగులు ధ్వంసం చేశారు, మందుల సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ. శిలాఫలకం ధ్వంసం చేసిన వారి పై వెంటనే అధికారులు చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తామని బిఆర్ఎస్ మండల నాయకులు హెచ్చరించారు,ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అన్నారు. అనంతరం మునుగోడు ఎస్ఐకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీటీసీ లు పోలగోని సైదులు, ఈద శరత్, బాబు సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు అయితగోని శేఖర్, ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి, అంజయ్య గౌడ్, గజ్జెల బాలరాజు,ఐతగోని విజయ్, దోటి కరుణాకర్, జిల్లా నాయకులు బేరి గురుపాదం, ఐతరాజు పర్వతం, మాజీ గ్రామ శాఖ అయితగోని మల్లేష్,శీర్గమల్ల అంజయ్య, యువజన నాయకులు ఐతరాజు శ్రీశైలం,రొమ్ముల రవి, ఈటీవీ రవి, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు

**వాజేడు, విశాలభారతి:**



మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన తల్లడి నవ్య జ్ఞాపిక అనే గిరిజన విద్యార్థినికి ఉచిత ఎంబీబీఎస్ సీటు లభించడంతో వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వ ర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలవడం జరిగింది. ఉచిత ఎంబీబీఎస్ సీటు పొందిన ఏజెన్సీ గిరిజన విద్యార్థికి ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. ఉచిత సీటు లభించినప్పటికీ ఎంబిబిఎస్ పూర్తి చేయడానికి 16 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని. తెలపడంతో మంత్రి కొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ నుండి సహాయం పొందే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడ మండలం మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్థానిక సమస్యలపై స్పందించారు. పద్మావతి కాలనీలో భూగర్భ డ్రైనేజ్ మ్యాన్‌హోల్ నిండిపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తోందని సమాచారం అందిన వెంటనే ఆయన అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి, పద్మావతి కాలనీలోని డ్రైనేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ పర్యటనలో పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్ గౌడ్, చంద్రశేఖర్, వెంకటేశం గౌడ్, జగన్మోహన్ రెడ్డి, నర్సింహా రెడ్డి తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాల విడుదలలో గూగులోతు దేశీరాం నాయక్ కృషి



### మూడు నెలల పెండింగ్ వేతనాల సమస్య పరిష్కారం

**మహబూబాబాద్, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సేవలందిస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల (సి ఆర్ టి)కు జూన్, జూలై, ఆగస్టు 2025 నెలల పెండింగ్ వేతనాలు విడుదల అయ్యాయి. ఈ వేతనాలు విడుదల కావడానికి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గూగులోతు దేశీరాం నాయక్ ప్రత్యేక కృషి చేశారు. బిల్లులు తయారు చేయించి ట్రెజరీకి పంపి, వెంటనే ఆమోదం తీసుకురావడంలో ఆయన చూపిన చొరవను ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు దారావత్ బాలాజీ మాట్లాడుతూ – "ఉపాధ్యాయుల సమస్యల పట్ల గౌరవనీయులు ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తూ సమయానికి పరిష్కారం చూపుతున్నందుకు మా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి" అన్నారు. అలాగే రాష్ట్ర ఆర్థిక శాఖలో ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అనుమతి పత్రాన్ని ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ఆమోదం పొందేలా చేసిన రాష్ట్ర సి ఆర్ టి అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర్, లీగల్ అడ్వైజర్ రామ్మోహన్ కు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బాదావత్ శ్రీను, జిల్లా నాయకులు భుక్య భరత్, తేజావత్ హుస్సేన్ నాయక్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు



## ఘనంగ బీదల బస్తీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఉత్సవాలు

### భక్తులకు అన్నదాన కార్యక్రమం

**సికింద్రాబాద్, విశాలభారతి:**

విశాల భారతిసీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని బీదలబస్తి రేణుక ఎల్లమ్మ దేవాలయం లో దేవి శరన్ననవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.అమ్మవారు ప్రతి రోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారు.ఈపూజా కార్యక్రమాలకు ప్రముఖ బిల్డర్ , సెవెన్ హిల్స్ కుంచాల ఏడుకొండలు హాజరయ్యారు.గురు వారం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో నాయకులు గడ్డంప్రసాద్, విద్యా, చిన్నా, నాగేశ్‌గౌడ్‌లతో పాటు సాయి విద్యాలయ ఫౌండర్ వెంకటేశ్ , ఆలయ కమిటీ అధ్యక్షుడు నంధారం సీతారాం, సభ్యులు శేఖర్,వెంపటి వివేక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**రాజేంద్రనగర్, విశాలభారతి :**

ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. గురువారం ఉదయం 10.00 గంటలకు స్వచ్ఛత హి సేవ-2025 కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని సన్ సిటీ లో ఎక్ దిన్ ఎక్ ఘంటా ఎక్ సాత్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బహిరంగ ప్రదేశాలలో చెత్త పరవేసిన ప్రదేశాన్ని శుభ్రం చేసి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు వెంకట్ రెడ్డి, శానిటరి జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
26.09.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న చెట్టి నవీన్ గౌడ్



పెద్ద అంబర్‌పేట్, విశాలభారతి:

శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పసుమముల గ్రామం 3వ వార్డు కళానగర్‌లో దుర్గమాత అమ్మవారి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన, చెట్టి నవీన్ గౌడ్ అమ్మవారి దర్శనం చేసుకుని ఆశీర్వాదం పొందారు. దీక్షలో ఉన్న భక్తులకు మధ్యాహ్నం భిక్ష విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెట్టి నవీన్ గౌడ్ మాట్లాడుతూ, "అమ్మవారి కృప కటాక్షం ఎల్లప్పుడూ పట్నం ప్రజలపై ఉండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు.

# అధిక ధరలకు మందులు విక్రయిస్తే చర్యలు

తొర్రూరు, విశాలభారతి:

అధిక ధరలకు మందులు, ఔషధాలు విక్రయిస్తే సదరు ఫార్మసీ, ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని డిసిఐసి జిల్లా ఇంచార్జ్ వింజమూరి సుధాకర్ తెలిపారు. అధిక ధరలకు మందులు విక్రయిస్తున్న సిద్ధార్థ ఆసుపత్రి మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు డి ఎస్ వెంకన్న నాయక్ 2024 అక్టోబర్ 8 న జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం లో ఫిర్యాదు చేశారు. జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు చిన్న గూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన డిఎస్ వెంకన్న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై విచారణ జరిపిన వినియోగదారుల సమాచార కేంద్రం బాధ్యుడు సుధాకర్ సదరు ఆసుపత్రి నిర్వాహకులకు నోటీసులు జారీచేసి వారి నుంచి రూ.5 వేల పరిహారం బాధితునికి ఇప్పించారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బాధితుడు వెంకన్నకు డిసిఐసి



ఇంచార్జ్ పరిహారం సంబంధిత ప్రతిని అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. మోకాలి నొప్పితో బాధపడుతున్న తల్లి ధరంసోతు లక్ష్మిని డి ఎస్ వెంకన్న మహబూబాబాద్ లోని సిద్ధార్థ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చూపించాడు. వైద్యుడు మూడు రకాల టెస్టులు చేసి మందులు రాయగా ఆ మేరకు ఆసుపత్రిలోని సిద్ధార్థ మెడికల్ షాపులో రూ. 1000 విలువ చేసే మందులు కొనుగోలు చేశాడు. సదరు మందులపై ఎలాంటి బ్యాచ్ నెంబర్, తయారుచేసిన తేదీ ఎలాంటి వివరాలు లేకుండా ఉన్న మందులు బాధితునికి అంటగట్టారు. ఎమ్మార్పీ ధరలతో సంబంధం లేకుండా మందులు ఇచ్చారని, తగ్గించాలని కోరినప్పటికీ వినలేదనీ బాధితుడు పేర్కొన్నాడు. అధిక ధరలకు మందులు ఇచ్చారని, ప్రజా ప్రయోజనం దృష్ట్యా మరో మారు ఎలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సదరు మెడికల్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, తనకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు కోరగా స్పందించిన వినియోగదారుల సమాచార కేంద్రం బాధ్యుడు వారికి నోటీసులు జారీ చేశాడు. అధిక ధరలకు మందులను అంటగట్టిన ఆసుపత్రి నిర్వాహకుల నుంచి రూ.5 వేల పరిహారం బాధితునికి అందించారు.



## పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయని ఆదర్శంగా తీసుకోవాలి

### పి. రవి ప్రసాద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

సికింద్రాబాద్, విశాలభారతి:

పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని వారాసిగూడ బిజెపి బౌద్ధనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ,సేవా పక్వాడా, పేరుమీద అంత్యోదయ దివస్. సందర్భంగా దీనదయ ఉపాధ్యాయ పేరు మీద మొక్కలు నాటారు. అయన చిత్రపటం వద్ద నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ హాజరై మాట్లాడుతూ...... సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు మహానీయులు జన్మించిన దినోత్సవాలను సేవా పక్వాడలో చేర్చుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు నుండి ఈ పక్షం రోజులు అనేక సేవా కార్యక్రమాలు డివిజన్ల వారిగా చేస్తూ రావడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. దీన దయాల్ ఉపాధ్యాయ గురించి మాట్లాడుతూ... ఒక పాత్రికేయుని గా హిమాలయ పత్రిక యజమానిగా అందులో అప్పటి ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద విధానాలకు వ్యతిరేకంగా అనేక రకాల ప్రభుత్వ వ్యతిరేక వ్యాసాలు రాసి ప్రజల మన్నలనను పొందడం జరిగింది. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెగ్డే వార్ యొక్క జీవిత చరిత్ర ను అనువదించిన గొప్ప విద్యా వేత్త భారతీయ జనసంగ్ అధ్యక్షునిగా పార్టీని ముందు నడుపుతూ ఆనాడు వారు రచించిన "ఏకాత్మా మానవత వాదం " అంత్యోదయ సిద్ధాంతాలను నేటి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిట్ట చివరి వ్యక్తి కూడా ప్రభుత్వ ఫలాలు అందేలాగా అనేక పథకాలను దీన దయాల్ ఉపాధ్యాయని ఆదర్శంగా తీసుకొని ప్రారంభించిన వని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ పి. స్వరూప గౌడ్, దత్తు చైతన్య కుమార్, నాగరాజు,బబ్లు, డాక్టర్ అశోక్, సత్యనారాయణ, నీలేష్,రాజేష్, గజరాజు,పాల్ తదితరులు పాల్గొన్నారు.



# పోషణ మాసం సంబరాలు

తిరుమలగిరి, విశాలభారతి :

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి కమ్యూనిటీ హాల్లో పోషణ మాసం సందర్భంగా పోషణ మాసం సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తుంగతుర్తి సి డి పి ఓ శ్రీజ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని , ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా గా పనిచేస్తు అనేక వ్యాధుల నుండి రక్షిస్తుందని అన్నారు. సరే అయిన పోషకాహారం తీసుకున్నట్లయితే బిడ్డకు సరిపడా పాలు లభిస్తాయని అందరికీ పోషకాహారం అందాలి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కందుకూరి మంగమ్మ, ఎం డి ఖైరతా బేగం, అంగన్వాడీ టీచర్లు శోభ, ప్రభులా రాణి, ఫరీదా, జ్యోతి, కవిత, అరుణ, అండాలు స్వప్న, మంజుల , అశ్విని , హేమలత , పుష్పలత, సునీత, దణమ్మ, వెంకటమ్మ , సురక్షిత ,వీరమ్మ, ఎల్లమ్మ, సుజాత , బూలి , భూషణమ్మ , ఝాన్సీ , తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీకి బిజెపిని విమర్శించే నైతిక హక్కు లేదు

### బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్

వలిగొండ, విశాలభారతి:



బిజెపిని విమర్శించే నైతిక హక్కు సిపిఎం పార్టీకి లేదని" భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ తీవ్రంగా విమర్శించారు. వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు బండారు రమేష్ మాట్లాడుతూ "బీజేపీ మతం పేరుతో దేశంలో రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తోంది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ బోళ్ల సుదర్శన్ స్పందిస్తూ..అయ్యా రమేష్ గారు..! మీరు పాలిస్తున్న కేరళ రాష్ట్రంలో స్వయంసేవకులపై, బీజేపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ముందుగా చూసుకోండి. మైక్ దొరికింది కదా అని ఏది పడితే అది మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదు" అని హెచ్చరించారు. అంతేకాక "దేశంలో 18 రాష్ట్రాలను పాలిస్తున్న బీజేపీని మతం పేరుతో అల్లర్లు సృష్టిస్తోందని ఆరోపించడం సిగ్గుచేటు. బీజేపీ సిద్ధాంతాలను విమర్శించే నైతిక హక్కు సిపిఎం పార్టీకి లేదని" మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఘాటుగా వ్యాఖ్యానించారు.




## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్

కాప్రా, విశాలభారతి:

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా చర్లపల్లి రైల్వే స్టేషన్ టెర్మినల్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ ధర్నాకు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మేడ్చల్ జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ.. సుమారు 480 కోట్ల వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాని జనవరిలో ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే ఇప్పటికీ ఆ టెర్మినల్‌కు తగిన రహదారి కనెక్టివిటీ, ప్రజా రవాణా సౌకర్యాలు లేని కారణంగా ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైలు టికెట్ ధర కంటే స్టేషన్‌కి చేరుకునే ఖర్చు ఎక్కువ అవుతోంది అని ఎద్దేవా చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి పలక్‌నామా, లింగంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్, మేడ్చల్ ప్రాంతాలకు ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.శంకర్, ఎన్.సబితా, సీనియర్ నాయకులు జి.యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, సోమయ్యచారి, శరత్, పి.గణేష్, ఎమ్మెస్ రావు, సఫియా సుల్తానా, దుర్గయ్య, జీవీరావు, సిహెచ్.లీలావతి, బి.నరసింగరావు, డి.ప్రభాకర్, సిహెచ్.అశోక్, మణికంఠ, టి.నరసింహ, ఆదామ్, రవీందర్ రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఏకాత్మతే మానవతా వాదం

రాజేంద్రనగర్, విశాలభారతి:

గురువారం నాడు సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వెంకటేశ్వరా కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాల (నేతాజీ నగర్) బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డివిజన్ లోని ముఖ్య నాయకులు కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారు మొదటి కొద్దిమంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రాదేశిక సహ ప్రచారక్ స్థాయికి ఎదిగారు భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు



ప్రతి మానవుడి శరీరం, మనస్సు, తెలివితేటలు, ఆత్మ యొక్క ఏకకాల సమగ్ర కార్యక్రమాన్ని సూచించే సమగ్ర మానవతావాదం అనే రాజకీయ తత్వాన్ని దీన దయాళ్ ఉపాధ్యాయ రూపొందించారని వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన కల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆధారం అని భారతదేశం ఒక స్వతంత్ర, స్వాలంబన దేశంగా ఉండాలని భావించేవారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న జగన్ రామారావు, ఆదిమూల శేఖర్,ప్రభుదాస్, దినకర్, భాను,, రాంబాబు, ప్రకాష్, శంకర్ రెడ్డి మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దిన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి

చౌటుప్పల్, విశాలభారతి:

పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లక్కారం శివాలయం సమీపంలో 56,57 బూతులలో మొక్కలు నాటి పండిట్ దీన్ దయాల్ జి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి హాజరై తదనంతరం వారు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి భారతీయ జనసంగ్ అధ్యక్షుడు సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు. హిందుత్వ పునర్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ జి 1940 లో జాతీయ విధులు అనే అర్థం వచ్చే రాష్ట్ర ధర్మ అనే మాసపత్రికను ప్రారంభించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య,శాగ చంద్రశేఖర్ రెడ్డి,దీన్



దయాల్ ఉపాధ్యాయ జి జయంతి ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్,సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి,కట్ట కృష్ణ సీనియర్ నాయకులు, ముత్యాల భూపాల్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,కడవేరు పాండు, కడారి ఐలయ్య, గుండెబోయిన వేణు, అమృతం దశరథ, గుర్రం రవీందర్,వంగాల రమాకాంత్, కానుగు కొండల్,ఆకుల శ్రీనివాస్ రెడ్డి,అనంతరెడ్డి బి.రాజశేఖర్,బూత్ అధ్యక్షులు కానుగు శేఖర్, గోపనబోయిన నరేష్ కనకాచారి,ఇటికాల దామోదర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి,జి వెంకట్ రెడ్డి,కానుగు శంకర్,జి.నరేష్,పి.నరేష్,సతీష్ యాదవ్, గణేష్, శివ,చరణ్,పాలెం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

మునుగోడు, విశాలభారతి:

మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షులు పెంబల జానయ్య ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ పార్టీ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మొక్కలు నాటి వైద్యశాల ప్రాంతంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అంత్యోదయ ఏకాత్మ మానవతవాద సిద్ధాంత రూపకర్త సంఘసంస్కర్త అర్థశాస్త్రవేత్త రాజకీయ నాయకులు భారతీయ జనతా పార్టీకి ప్రతిష్ట పునాదులు వేసిన సమర్థులు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి నరేందర్ గౌడ్ అసెంబ్లీ ప్రచార



కార్యదర్శి బొబ్బిలి యాదయ్య జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య జిల్లా నాయకులు పర్ని అంతిరెడ్డి నీరుడురాజారాం ,మండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్, సేవాపక్ష మండల కన్వీనర్ కొత్త శంకర్ కో కన్వీనర్ పెరమండ్ల శ్రీరామ్ పందుల యాదయ్య మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ చొల్లేటి బ్రహ్మాచారి దోటికుమార్ బైకాని లింగస్వామి కిసాన్ మోర్చా నాయకులు కొండ మల్లేష్ దేశిడి వెంకన్న దోటి శేఖర్ పంతంగి గోపాల్ భీమగొని చంద్రమోహన్ అయిత గోని రవి ఈదులకంటి మారయ్య బొజ్జ రాములు కడారి నరసింహ పాండురంగారెడ్డి పిట్టల రాములు ఇరిగి బాలస్వామి మరియు వైద్యశాల డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు వీరయ్య మృతి

తొర్రూరు, విశాలభారతి:



తొర్రూర్ మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన రైతు తల్లారి వీరయ్య గురువారం ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం తనకు ఉన్న పశువుల కోసం వ్యవసాయ బావి వద్ద గడ్డి కోస్తుండగా విద్యుత్ వైర్లను గమనించకుండా కొడవలితో గడ్డి కోస్తున్న క్రమంలో వైర్లు ప్రమాదవశాత్తు తగిలి వీరయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య లక్ష్మి తో పాటు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నిరుపేద రైతు విరెను ప్రభుత్వము ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## పార్థివదేహానికి నివాళులర్పించిన పల్లా సుందర్ రామిరెడ్డి

దేవరుప్పుల, విశాలభారతి:

మండల బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ తాత బానోత్ బాలు నాయక్ మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి. వారి వెంట నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గద్దం రాజు,మార్కెట్ మాజీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, పానుగంటి గిరిబాబు,మేకపోతుల నర్సింహులు,పానుగంటి కృష్ణ, రచ్చ ఎల్లప్ప,రాపాక రోషాలు, ఎడ్ల రవి,తదితరులున్నారు.



## గోదావరి నిండా మునిగిన మిర్చి పంట

వాజేడు, విశాలభారతి:

మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో మిర్చి పంట వేసుకున్న మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. పేరూరు వద్ద గోదావరి ఉధృతంగా పెరగడంతో మిర్చి పంటలోకి గోదావరి నీరు చేరడంతో రైతుల ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో మిర్చి పంట వేసుకున్న రైతులు పంట నీటిలో మునిగిపోవడంతో వాజేడు మండలంలోని అనేక గ్రామాల్లో మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు.



## గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు, విశాలభారతి:** మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా నారాయణ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజపాల్ రెడ్డి ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి సీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు